క్లుప్తంగా

'జగనన్నకు చెబుదాం'ను వినియోగించుకోండి

• ఆర్డీఓ నిశాంత్ రెడ్డి


నిశాంత్‌రెడ్డి

కళ్యాణదుర్గం: ఈనెల 11న కళ్యాణదుర్గంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్డీఓ నిశాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని దొడగట్ట రోడ్డులో ఉన్న ఆర్డీటీ ఎకాలజీ సెంటర్లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో పాటు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాయదుర్గం-ఉరవకొండ బస్ సర్వీసుల్లో లక్కీడ్రా స్కీమ్

రాయదుర్గంటౌన్: రాయదుర్గం-ఉరవకొండ రూట్‌లో సంచరించే ఆర్టీసీ బస్సు సర్వీసుల్లో లక్కీ డ్రా స్కీమ్ అమలు చేయనున్నట్లు డిపో మేనేజర్ సురేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రయాణికులు బస్సు దిగేటప్పుడు టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా గిఫ్ట్ బాక్సులో వేయాలన్నారు. ప్రతి నెలాఖరున లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు.

వైఎస్సార్ బీమా పేదలకు అండ


వైఎస్సార్ బీమా తక్షణ ఆర్థికసాయాన్ని అందజేస్తున్న కాపు భారతి, కౌన్సిల్ సభ్యులు


రాయదుర్గంటౌన్: అనుకోని పరిస్థితుల్లో కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృతి చెందితే వైఎస్సార్ బీమా పథకం పేద కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో అనారోగ్యంతో ఎరుకుల కొల్లప్ప(48) మృతి చెందగా వైఎస్సార్‌బీమా కింద రూ.10 వేల తక్షణ ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు కౌన్సిలర్ డిష్ గోవిందుతో కలిసి కాపు భారతి అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస యాదవ్, కౌన్సిలర్లు ఫకృద్దీన్, వన్నూరు స్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు మల్లికార్జున, పవన్‌కుమార్ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పాల్తూరులో కొనసాగిన వైద్య శిబిరం


పాల్తూరులో వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

విడపనకల్లు: పాల్తూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో రెండో రోజు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదనపు మలేరియా అధికారి సత్యనారాయణ, ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామ్‌రెడ్డి, పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివశంకర్ నాయక్ గ్రామంలో పర్యటించి డెంగీ నివారణపై అవగాహన కల్పించారు. బీసీ, ఎస్సీ కాలనీల్లో సర్పంచ్ బీవిలారాణి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. ఈఓఆర్డీ సత్యబాబు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ల వేలం


వేలం పాటను నిర్వహిస్తున్న సెబ్ పోలీసులు

కంబదూరు: అక్రమ మద్యం రవాణ కేసుల్లో పట్టుబడిన 13 బైక్‌లకు మంగళవారం స్థానిక సెబ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సెబ్ అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.1.20 లక్షల ఆదాయం వచ్చినట్లు సెబ్ సీఐ మొహిద్దీన్ భాషా తెలిపారు.

13న జరిగే 'జగనన్న ఆరోగ్య సురక్ష' వేదిక మార్పు

కూడేరు: కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండలో ఈ నెల 13న నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జల్లిపల్లి హైస్కూల్లో నిర్వహించేలా వేదికను మార్పు చేసినట్లు ఎంపీడీఓ ఎంకే బాషా మంగళవారం తెలిపారు. శివరాంపేట, ఉదిరిపికొండ తండా, ఉదిరిపికొండ గ్రామాల ప్రజలు జల్లిపల్లికి వచ్చి వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు.

ఆరోగ్య శిబిరాలకు పోటెత్తిన జనం

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద శిబిరాలు ఏర్పాటు చేసి దీర్ఘకాలిక రోగాలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టింది. ఈ శిబిరాలకు రోగులు తండోపతండాలుగా తరలి వచ్చి వైద్య సేవలు పొందారు. మంగళవారం కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు.


డి హీరేహాళ్ మండలం కల్యంలో రోగులతో మాట్లాడుతున్న కాపు భారతి


కూడేరు:షుగర్ పరీక్ష కోసం క్యూకట్టిన ప్రజలు

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాళ్ల గ్రామంలో సర్పంచ్‌లు నసీమా, భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో విప్ కాపు రామచంద్రారెడ్డి సతీమణి రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మెన్ కాపు భారతి పాల్గొని సూచనలు, సలహాలు ఇచ్చారు. రోగులకు ఆరోగ్య కిట్లు అందజేశారు. అంతకుముందు వైద్యులు రాజేంద్రప్రసాద్, మాధవ్ మోహన్ కుమార్, రామ్ కిషోర్, ఆర్డీటీ వైద్యులు ఓంకార్‌లు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. నాయకులు రాఘవేంద్ర గౌడ్, కెంచానపల్లి బుజ్జి, తిమ్మప్ప, తిప్పేస్వామి పాల్గొన్నారు.

ఉరవకొండ: మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో సర్పంచ్ సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రిస్వామి, బ్రహ్మానందరెడ్డి, సురేంద్రరెడ్డి, చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు పావని, వెంకటేష్‌నాయక్, హరితలు రోగులకు వైద్య సేవలు అందించారు. జిల్లాప్రోగ్రాం ఆఫీసర్ అనుపమ జేమ్స్ తనిఖీ చేశారు.

గుమ్మఘట్ట: రంగసముద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు రమేష్, బాలాజీ నాయక్, సందేశ్‌కుమార్, ఉమామహేష్, మోహన్ సాయి పాల్గొని 209 మందికి వైద్య సేవలు అందించారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని తీటకల్లు గ్రామ పంచాయతీలో 200 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని ములకనూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్లు ఆసియ, ప్రసన్నకుమార్, ప్రవీణ్‌కుమార్‌లు 313 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఎంపీపీ తిమ్మ రాజమ్మ, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష సువర్ణావకాశమని జిల్లా కుష్ఠు, క్షయ నివారణాధికారి అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. మంగళవారం కూడేరులో జరిగిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం వైద్యులు 600 మందికి వైద్య పరీక్షలు అందజేశారు.

వజ్రకరూరు: కొనకొండ్లలో వైద్యులు జయవర్ధన రెడ్డి, ప్రతిమ, మారుతిప్రసాద్, తేజస్వి రోగులకు వైద్య సేవలు అందించారు.

కణేకల్లు: తుంబిగనూరులో జరిగిన వైద్య శిబిరంలో 219 మంది రోగులకు వైద్యులు పరీక్షలు చేశారు.

'సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం'

రాయదుర్గం: సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని విప్ కాపు రామచంద్రారెడ్డి సతీమణి, రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మెన్ కాపు భారతి పేర్కొన్నారు. డి హీరేహాళ్ మండలం కల్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఆరోగ్యశ్రీలో సుమారు మూడు వేలకు పైగా వ్యాధులు చేర్చి పేదలకు మరింత ఆరోగ్య భద్రత కల్పించేలా చర్యలు చేపట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే ఆరోగ్య శ్రీ సేవలు సంపూర్ణంగా అందుతున్నాయన్నారు. జగనన్నను మరో 30 ఏళ్ల తగ్గకుండా సీఎంను చేసుకునే బాధ్యత ప్రజలంతా తీసుకోవాలన్నారు. అనంతరం స్పెషలిస్టు వైద్యులు జ్యోతి, మున్వర్‌బాషా, వైద్యులు శ్రావణ్‌కుమార్, జస్వంత్, లావణ్య 330 మందికి వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వన్నూర్‌స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి, సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ కల్యం సురేష్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, సర్పంచులు కాదలూరు హనుమంతరెడ్డి, బోయ మల్లికారున, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఇజాజ్ హుసేన్, చంద్రశేఖర్, మహేంద్ర, సంధ్య, వైద్యులు చంద్రమనోహర్, విజయ్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: బెళుగుప్ప: రామసాగరం గ్రామంలో పీహెచ్‌సీ వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి పర్యవేక్షణలో వైద్యాధికారులు ఎల్లోజీ, ప్రియాంక, లోకేష్‌లు సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.


ఉరవకొండ: రాయంపల్లిలో వైద్యశిబిరాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ అనుపమ


కణేకల్లు: తుంబిగనూరులో వైద్య సేవలు


బెళుగుప్ప మండలం రామసాగరంలో వైద్య పరీక్షలు


బ్రహ్మసముద్రం: తీటకల్లులో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు


గుమ్మఘట్ట మండలం రంగసముద్రంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు


కంబదూరు: ములకనూరులో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం


కళ్యాణదుర్గం: పాలవాయిలో పేర్ల నమోదుకు క్యూ కట్టిన రగులు


ఉరవకొండ: రాయంపల్లిలో వైద్య శిబిరానికి హాజరైన రోగులు

పెండింగ్ తాగునీటి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డి హామీ
- నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి వెల్లడి


మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి(ఫైల్)

ఉరవకొండ: నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు తాగునీటి పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటి ఎద్దడి లేకుండా చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ చీఫ్ (ఈఎన్‌సీ) కృష్ణారెడ్డి తెలిపారని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. తాగునీటి ప్రాజెక్టుల విషయంపై విశ్వేశ్వరరెడ్డి విజయవాడలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ చీఫ్ (ఈఎన్‌సీ)తో మంగళవారం భేటీ అయ్యారు. కొన్ని సాంకేతిక కారాణలతో ఆగిపోయిన పలు తాగునీటి ప్రాజెక్టులను ఈఎన్‌సీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు పైప్‌లైన్ నిర్మాణం, ఉరవకొండ మండలం నింబగల్లు సమ్మర్ స్టొరేజీ ట్యాంకు నుంచి అదనపు పైప్‌లైన్, విడపనకల్లు మండలం హావళిగి, పాల్తూరు, కరకముక్కల తదితర ఏడు గ్రామాలకు తాగునీరు అందించేందుకు బొల్లనగుడ్డం నుంచి విడపనకల్లు మండలం హావళిగి గ్రామానికి నూతన పైప్‌లైన్ నిర్మాణం పనులు తక్షణమే ప్రారంభించాలని కోరినట్లు వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. పై పనులు పూర్తయితే ఉరవకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో పలు గ్రామాలకు తాగునీటి ఎద్దడి పూర్తిగా తీరిపోతుందన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని ఈఎన్‌సీను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. పనులను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈఎన్‌సీని కలిసిన వారిలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వీరన్న కూడా ఉన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోండి

గుమ్మఘట్ట: తపాలా శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు సూచించారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ మహిళా మండలి సమాఖ్య కేంద్రంలో మంగళవారం తపాలాశాఖ అమలు చేసే పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఎస్‌బి, ఆర్‌డీ, ఆర్‌పీఎల్‌ఐ, పీఎల్‌ఐ, టీడీ, ఐపీబీపీ, ఆన్‌లైన్ సేవలు, ఆధార్ సేవలు, ఇన్సూరెన్స్ పథకాలపై వివరించారు. బ్యాంకుల్లో అందించే సేవలు తపాలా శాఖలో కూడా అందిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ రఘు, ఎస్‌బీఎం పెద్దన్న,బీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప:మండల కేంద్రంలోని వన్నూరస్వామి కట్ట వద్ద స్థానిక ఎస్‌పీఎం ఉషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అనంతపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు పాల్గొన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ జీవిత బీమా, తక్కువ వార్షిక ప్రీమియంగా రూ.395 చెల్లింపుతోనే రూ.10 లక్షల ప్రమాద బీమా పథకాలను వివరించారు. అధికారులు సురేంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయండి


మాట్లాడుతున్న తహసీల్దార్ వరప్రసాద్

ఉరవకొండ: ఓటర్ల జాబితా సవరణపై మంగళవారం ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ వరప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మునీంద్ర మాట్లాడుతూ ఫారం-6 విషయంలో 18 ఏళ్ల నిండని వారు ఓటర్లుగా దరఖాస్తు చేసుకుంటున్నారని దీనిపై విచారణ చేసి వారి ఒరిజనల్ జనన ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తామన్నారు. ఫారం-7 కు సంబంధించి డబుల్ ఓట్లు, డెత్ ఓటర్లను విచారణ చేసి నోటీసులు కూడా అందిస్తామన్నారు. ఈనెల 17న ఓటర్లు సవరణ జాబితా విడుదల చేస్తామన్నారు. అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలపాలన్నారు. విడపనకల్లు, వజ్రకరూరు, బెళుగుప్ప తహసీల్దార్లు ఈరమ్మ. ఓబుళేసు, చంద్రశేఖర్, ఎన్నికల సీనియర్ సహాయకులు వంశీకృష్ణ పాల్గొన్నారు.

నోటీసులు ఇచ్చి ఓట్ల తొలగింపు చేపట్టాలి

ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా డబుల్ ఓట్లు, డెత్ ఓట్లు ఉంటే సంబంధిత కుటుంబ సభ్యులకు నోటీసులు అందించి తొలగించాలని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఏసీ ఎర్రిస్వామి, ఆమిద్యాల రాజేష్, కొడిగి గోవిందు, వన్నప్ప మాట్లాడుతూ టీడీపీ సానుభూతిపరులు కర్ణాటకలోని బళ్లారి తదితర ప్రాంతాల్లో ఉన్నారని, అయితే వారికి ఇక్కడ, అక్కడ రెండు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు. అలాంటి ఓట్లను పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మహిళా రైతులు అభివృద్ధి చెందాలి

కూడేరు: మహిళా రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏపీఎం సుభద్రమ్మ పేర్కొన్నారు. కూడేరులోని వైకేపీ కార్యాలయంలో మంగళవారం మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం లీడర్లకు ఆమె శిక్షణ ఇచ్చారు. ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు, ఎరువులను ఇస్తుందన్నారు. పంటపెట్టుబడులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని కల్పిస్తుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

కూడేరు: పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు కింద చేపడుతున్న పనుల విషయంలో అలసత్వం చేయొద్దని మండల పీఆర్ ఏఈ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం కూడేరులోని ఎంఆర్సీ సెంటర్లో నాడు-నేడు పనులపై సమీక్ష నిర్వహించారు. పీఆర్ ఏఈ, ఎంఈఓలు చంద్రశేఖర్, సాయి కృష్ణలు హాజరయ్యారు. ఏఈ మాట్లాడుతూ పనులు నాణ్యతగా ఉండాలని, సిమెంట్, ఇసుక,బడ్జెట్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

నాడు అరాచకాలు..నేడు నీతి సూత్రాలా?

- టీడీపీ పాలనలో వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు
- ఉనికి కోసం అమాయకులను రెచ్చగొడుతున్నారు
- కాలవ శ్రీనివాసులపై ధ్వజమెత్తిన విప్ కాపు రామచంద్రారెడ్డి


కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: టీడీపీ హయాంలో కాలవ శ్రీనివాసులు మంత్రిగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఐదేళ్లపాటు అరాచకాలతో చెలరేగి ప్రశాంతమైన రాయదుర్గాన్ని అల్లకల్లోలం చేసి వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి ఇప్పుడు నీతి సూత్రాలు వల్లిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం 'సాక్షి' తో విప్ కాపు మాట్లాడారు. టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారంటూ కాలవ ఆడుతున్న డ్రామాకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని పరిణామాలను బట్టి ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. అయినా కాలవ తన స్వార్థరాజకీయాల కోసం, ఉనికిని చాటుకునేందుకు అమాయకులు కేసుల్లో ఇరుక్కునేలా కుట్రలు చేస్తున్నారన్నారు. కులాల మధ్య కుంపట్లు రాజేస్తున్నాడన్నారు. ర్యాలీలు చేసే ముందు పోలీసులు హెచ్చరిస్తున్నా లెక్కచేయకుండా ప్రజలను కాలవ ఉసిగొల్పుతున్నారని, దీంతో పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరిస్తే ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్నారు.

కాలవా.. ఇవి గుర్తున్నాయా..?

టీడీపీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టారనే ఆరోపణలతో అభం శుభం తెలియని సోషల్‌మీడియా వర్కర్ వీరశేఖర్‌ను రాత్రికి రాత్రి అరెస్టులు చేయించి కళ్లకు గంతలు కట్టించి రాయదుర్గం, కళ్యాణదుర్గం, కణేకల్లు ఇలా అనేక పోలీస్‌స్టేషన్లు తిప్పిన విషయం నీకు గుర్తు లేదా? అని కాపు రామచంద్రరెడ్డి ప్రశ్నించారు. కాలవకు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారని, సర్వే వాళ్లపై చెయ్యి చేసుకున్నారని, ర్యాలీలు చేశారని ఇలా అనేక కారణాలు చూపి తనతో సహా తన కుమారుడు కాపు ప్రవీణ్‌రెడ్డి, తన వెంట ఉండే వరికూటి రామకృష్ణారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, సతీష్‌రెడ్డి, బీటీపీ గోవిందు, మాధవరెడ్డి, సత్యనారాయణరెడ్డి ఇలా అనేక మందిపై తప్పుడు కేసులు పెట్టించింది కాలువకు తెలియదా అని నిలదీశారు. డి హీరేహాళ్, కణేకల్లు, బొమ్మనహాళ్, రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాల్లోనూ వైఎస్సార్‌సీపీ నాయకులపై లెక్కలేనన్ని అక్రమ కేసులు బనాయించిన దుర్మార్గుడు కాలవ శ్రీనివాసులని విరుచుకుపడ్డారు. విలేకర్లపైన అసభ్య పదజాలంతో దూషణ పర్వం సాగించాడన్నారు. నాలుగున్నరేళ్ల అధికారంలో ఉన్నా తాము అలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని కాపు రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. కాలవను నమ్మి చట్టాన్ని చేతిలో తీసుకునే పని ఏ ఒక్కరు చేయవద్దని ప్రజలకు హితవు పలికారు. టీడీపీకి 2019 కంటే ఘోరంగా 2024 లో ఓటమి తప్పదన్నారు. మంచిచేసే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెంటే ప్రజలంతా ఉన్నారన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి శ్రద్ధ తీసుకోండి


దివ్యాంగుల పిల్లలు, హాస్టల్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాకళ్యాణి

ఉరవకొండ: మానసిక దివ్యాంగులను దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్డీటీలోని మానసిక దివ్యాంగుల హాస్టల్‌ను ఉరవకొండ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి దుర్గాకళ్యాణి మంగళవారం సందర్శించారు. దివ్యాంగులను ఆప్యాయంగా పలుకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.వారికి అందుతున్న వసతులు గురించి ఆరాతీశారు. ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ మాట్లాడుతూ దివ్యాంగుల సంరక్షణ, చట్టం గురించి వివరించారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి శ్రద్ధ తీసుకోవాలన్నారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కణేకల్లు: కణేకల్లు-4 గ్రామ సచివాలయంలో బుధవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వైద్యులు సేవలు అందిస్తారని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక

బొమ్మనహాళ్: బొల్లనగుడ్డం గ్రామంలో మంగళవారం పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు 39 మందికి పరీక్షలు నిర్వహించి18 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు సర్పంచ్ గాదిలింగ, కల్లుహోళ సర్పంచ్ వీరనగౌడ్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

బ్రహ్మసముద్రం : ముద్దలాపురం మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తూ వేపులపర్తి స్కూల్‌కు బదిలీ అయిన ఉపాధ్యాయుడు జీ.తమ్మన్నను మంగళవారం తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓలు ఓబుళపతి, క్రిష్టానాయక్ పాల్గొన్నారు.

పంటల నమోదు తనిఖీ

బ్రహ్మసముద్రం: కళ్యాణదుర్గం వ్యవసాయ అధికారి ఏడీ యల్లప్ప మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ నమోదును తనిఖీ చేశారు. మంగళవారం ఆఖరు తేదీ కావడంతో పెండింగ్‌లో ఉన్న వారి వివరాలను రాత్రి 8.30 గంటల వరకు ఆర్‌బీకే సిబ్బంది నమోదు చేశారు.

వంచకుడికి దేహశుద్ధి

విడపనకల్లు:తిన్నింటివాసాలు లెక్కపెట్టిన వంచకుడికిగ్రామస్తులు దేహశుద్ధి చేశారు. గ్రామానికి చెందిన శర్మాస్ అనేవ్యక్తి బషీర్ అనే అనాథకు ఆశ్రయం ఇచ్చాడు. ఐదేళ్లుగా అతన్ని పోషిస్తున్నాడు. ఈక్రమంలో రూ.50 వేలు నగదు, బంగారు కనిపించలేదు. దీనికితోడు బషీర్‌కూడా పత్తా లేకుండా పోయాడు. ఇది బషీర్ పనేనని నిర్ధారించుకున్నారు. మంగళవారం అతను వి.కొత్తకోటకు రాగా స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి హామీ


మాట్లాడుతున్న పోరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించారని మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన దిశ సమావేశంలో పాల్గొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

పశువులకు కృత్రిమ గర్భధారణ పరీక్షలు

వజ్రకరూరు: వెంకటాంపల్లి గ్రామంలో మంగళవారం పశువులకు కృత్రిమ గర్భధారణ చికిత్స శిబిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఆరోగ్యవంతమైన పెయ్యి దూడలు జన్మించేలా కృత్రిమగర్భధారణకు రూ.1350 విలువ చేసే సూదిమందును రూ.500కే పశువులకు వేయించారు. పశువైద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్, పశు వైద్యాధికారి క్రిష్ణమూర్తినాయక్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న దృశ్యం

బెళుగుప్ప: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఇచ్చిన హామీ మేరకు బెళుగుప్ప సచివాలయం-2 పరిధిలోని బీసీ కాలనీలో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు పనులకు వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం భూమిపూజ చేశారు. పంచాయతీరాజ్ జేఈ సుధాకర్, శివలింగప్ప, రామేశ్వరరెడ్డి, పాతన్న, కరుణాకర్, పురుషోత్తంరాజు, అరుణకుమారి, మోహన్ పాల్గొన్నారు.